అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించండి

మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 28: సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం గౌతంనగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రామయాదవ్‌తో కలిసి ఆయన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ప్రజా సమస్యలను విస్మరించి ప్రజలను మోసంచేసే పార్టీలను గెలిపించవద్దని అన్నారు. హ్యాట్రిక్ విజయం అనంతరం అధికారంలోకి రాగానే దశల వారీగా సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రంలో చీకట్లే మిగులుతాయని, పథకాలు బంద్ అవుతాయన్నారు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి శంభీపూర్ రాజు, ఎంబీసీ చైర్మర్ నందికంటి శ్రీధర్, సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్‌రెడ్డి, జేఏసీ వెంకన్న , మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌దే గెలుపు : అభ్యర్థి మర్రి

పాదయాత్రలో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి జై అంటూ నినాదాలు చేస్తున్న మహిళ

మల్కాజిగిరి, నవంబర్ 28: అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు పట్టం కట్టనున్నారని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో ఆయన పాదయాత్ర నిర్వహించారు . ఈసందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను సీఎం కేసీఆర్ విడుదల చేసిన తర్వాత ప్రజల్లో మరింత ఉత్సహం పెరిగిందని అన్నారు. పేద బడుగు, బీసీలు, మైనారిటీ సంక్షే మం కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రకటించడం హర్షణీయమని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మర్రి మమతా రెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, సునీతారాముయాద వ్, మీనాఉపేందర్ రెడ్డి, మురుగేశ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ మెంబర్ సుమతశర్మ, ఐనార్ కుమార్, శ్రీనివాస్, చంద్రకళ, ప్రభు, శ్రీధర్, బద్దం పరశురాంరెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రాముయాదవ్, అనిల్‌కిశోర్, రమణారెడ్డి, డోలి రమేశ్, అమీనుద్దీన్, భాగ్యనందరావు పాల్గొన్నారు.

పోలింగ్ ఏర్పాట్లు పూర్తి : ఈఆర్‌వో, ఏఆర్‌వో

నేరేడ్‌మెట్, నవంబర్ 28: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మల్కాజిగిరి నియోజకవర్గంలో మొత్తం 429 పోలింగ్ స్టేషన్లు ఏర్పాట్లు చేసినట్లు మల్కాజిగిరి ఈఆర్‌వో, ఏఆర్‌వోలు రాజు, శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం నేరేడ్‌మెట్‌లోని భవన్స్ కళాశాలలో ఎన్నికల ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ..నియోజకవర్గంలోని 9 డివిజన్లలో మొత్తం 429 పోలింగ్ స్టేషన్లను ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఆయా డివిజన్‌లలో 4,89,043మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. ఇందులో 2,46,754 మంది పురుషులు, 2,42,278మంది మహిళలు, 11మంది థర్డజెండర్స్ ఓటర్లు ఉన్నారని వివరించారు. బుధవారం ఉదయం నుంచి ఈవీఎంలు పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటాయని అక్కడి సిబ్బంది ట్రయల్ పోలింగ్ నిర్వహిస్తారని వారు చెప్పారు.

ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా మల్కాజిగిరిలో నిర్వహించిన భారీ ర్యాలీలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖరరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు

ర్యాలీ సందర్భంగా చిరు వ్యాపారికి అభివాదం చేస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

భారీ ర్యాలీ.. గులాబీమయం

- కిక్కిరిసిన రహదారులు, కాలనీలు
- మౌలాలి నుంచి మీర్జాలగుడ వరకు కొనసాగిన ర్యాలీ..
- పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు

నేరేడ్‌మెట్, నవంబర్ 28: ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజైన మంగళవారం మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖరెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, నాయకులు,కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. మౌలాలి నుంచి ప్రారంభమైన ర్యాలీ వినాయకనగర్, సఫిల్‌గూడ, ఆనంద్‌బాగ్, మల్కాజిగిరి చౌరస్తాల మీదుగా మీర్జాల్‌గుడ వరకు కొనసాగింది. వివిధ డివిజన్ల నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, పార్టీ అభిమానులు తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలబడాలని... కారు గుర్తుకు ఓటు వేయాలని నినాదాలు చేశారు. ఆయా ప్రాంతాలన్నీ గులాబీ మయంగా మారాయి. ఎటుచూసినా జనసందోహంగా మారాయి. కార్లు, బైక్‌లకు గులాబీ జెండాలను ఆలంకరించి ర్యాలీని నిర్వహించారు. అభ్యర్థి రాజశేఖర్‌రెడ్డి దారిపొడవునా ప్రజలను పలకరిస్తూ, అభివాదాలు చేశారు. మధ్యమధ్యలో చిరు వ్యాపారులతో మట్లాడుతూ ఆయన ముందుకుసాగారు. దుకాణదారులను కలిసి ఆత్మీయంగా మాట్లాడి కేసీఆర్ సర్కారుకు మరోసారి అండగా ఉండాలని ఆయన కోరారు. మీర్జాలగుడ చౌరస్తాలో ర్యాలీని ముగించారు.

ఈ సందర్భంగా అభ్యర్థి మర్రి రాజశేఖరరెడ్డి మట్లాడుతూ .. మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించిన మైనంపల్లి హన్మంతరావుకు ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉన్నారని, ఈసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యలన్నింటినీ తాను గెలిచిన తరువాత పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని, కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దని ఆయన కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4వందలకే వంట గ్యాస్ సరఫరా, సౌభాగ్యలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.3వేల నగదు అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. ప్రాణ త్యాగాలు, ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడానికి పాటుపడుతున్న కేసీఆర్‌ను దీవించాలని రాజశేఖర్ రెడ్డి ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు మేకల సునీతారాముయాదవ్, మీనారెడ్డి, మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, నర్సింగ్‌రావు, నాయకులు బద్దం పరుశురామ్ రెడ్డి, జికె.హన్మంతరావు, చంద్రమౌళి పాల్గొన్నారు.

- నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్ నుంచి నేరేడ్‌మెట్ చౌరస్తా వరకు బీఆర్ఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమతారెడ్డి, కార్పొరేటర్ మీనారెడ్డి, నాయకులు జీకే హన్మంతరావు, ఉపేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేస్తూ మమతా రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.

మీర్జాలగుడ ర్యాలీలో మట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

నేరేడ్‌మెట్ ర్యాలీలో కార్పొరేటర్ మీనారెడ్డి

మల్కాజిగిరి సర్కిల్‌లో బీఆర్ఎస్ జెండాలతో బైక్‌పై ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభిమాని

అల్వాల్‌లో పాదయాత్ర చేస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్టీ నేతలు



నేరేడ్‌మెట్ డివిజన్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న మర్రి మమతారెడ్డి

మచ్చ బొల్లారం పాదయాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి

సఫిల్‌గూడ ట్యాంక్‌బండ్‌పై కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న సుమలతశర్మ